RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 43 పేజీలు: 04 మంగళవారం 29 జులై 2025

## రవాణా శాఖ లో ఛార్జీలు మోత

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రవాణా శాఖలో సర్వీస్ ఛార్జీలు భారీగా పెరిగి వాహన యజమానులపై అదనపు భారం పడింది. టాక్సేషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్ సర్టిఫికెట్లకు సంబంధించిన ఛార్జీలను గణనీయంగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త రేట్ల ప్రకారం, లైసెన్స్ సర్వీస్ చార్జీని 200కు, మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ సర్వీస్ చార్జీని 300కు పెంచారు. నాన్-ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్‌కు కొత్తగా 400 వసూలు చేయనున్నారు. వాహన రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా పెరిగాయి. టూ వీలర్ల రిజిస్ట్రేషన్‌లో కొనుగోలు ధరపై 0.5% అదనపు ఛార్జీ వసూలు చేయగా, నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై 0.1% పెంపు అమలులోకి వచ్చింది. ఆటో రిజిస్ట్రేషన్ ఫీజు 250కు చేరగా, మిగతా వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజు 500కు పెరిగింది.



## కూటమి ప్రభుత్వం తీపికబురు

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 7న జరగనున్న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇది కేవలం ఎన్నికల హామీ మాత్రమే కాకుండా.. చేనేత రంగాన్ని ఆదుకునే దిశగా తీసుకున్న గొప్ప నిర్ణయంగా భావిస్తున్నారు.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ పథకంతో ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. అంతేకాకుండా ప్రతి పవర్‌లూమ్ యూనిట్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.



## జిల్లా స్థాయి లో పాదయాత్ర

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణాలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర ఖరారైంది.నెల 31వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లాలలో ఒక నియోజక వర్గంలో జిల్లా స్థాయి పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించేందుకు టీపీసీసీ ప్రణాళిక రూపొందించింది. ఈ కార్యక్రమాలలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొంటారు.





## నిధులను విడుదల చేయండి

మన సాక్షి గొంతుక డెస్క్ పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) నిధులను విడుదల చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ..కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.మొత్తం రూ.113 కోట్లతో కూడిన సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో ధర్నా
### - క్లారిటీ వచ్చాకే స్థానిక ఎన్నికలు



మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఢిల్లీలో భారీ ధర్నా చేయాలని నిర్ణయించారు. ఆగష్టు 5వ తేదీన మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను కలుస్తారు. అదే సమయంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇండియా కూటమి మద్దతు కూడా కోరే అవకాశం ఉంది. మరోవైపు రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లు ప్రస్తుతం కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్నది. మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తయింది. వీటన్నింటి నేపథ్యంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై మంత్రివర్గం చర్చించినట్లు తెలిసింది. కాగా, బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ఎటు తేల్చని సమక్షంలో ఢిల్లీలో దర్నా చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది.



## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి 2 లక్షల రుణం

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకొచ్చిన 'ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం' లబ్ధిదారులకు మరో శుభవార్త.. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.



## హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గౌస్ మీరా మొహియుద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్‌కుమార్ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం ఈ నెల 3న వీరి పేర్లను సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సులకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం సోమవారం గెజిట్ జారీ చేసింది. దీంతో వీరు అదనపు న్యాయమూర్తులుగా త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై గందరగోళం

మన సాక్షి గొంతుక డెస్క్ లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్పై చర్చించాలని విపక్షాలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆపరేషన్ సింధూర్పై చర్చలు జరిగాయి. ఉదయ 11 గంటలకు సభ ప్రారంభం కాగా అధికార, విపక్షాల మధ్య గందరగోళం నెలకొంది.దీంతో వరుసగా సభ మూడుసార్లు వాయిదా పడుతూ వచ్చింది. చివరికి మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడారు. " ఆపరేషన్ సిందూర్లో వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. మే 7న రాత్రి పీవోకే, పాక్లోని ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడులు జరిపింది. 7 ఉగ్ర శిబిరాలను సైన్యం ధ్వంసం చేసింది



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఈగల్ టీం మెరుపు దాడి 5 కోట్ల

# గంజాయి పట్టివేత...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 28 హైదరాబాద్ డ్రగ్స్ గంజాయి వినియోగంపై తెలంగాణ సర్కార్ ఉక్కు పాదం మోపుతుంది. హైదరాబాదులో ఎక్కడ మాదకద్రవ్యాలు వినియోగం జరిగినా ఈగల్ టీం మెరుపు దాడి చేసి పట్టుకుంటుంది. అందులో భాగంగా జులై 28న హైదరాబాదులో భారీగా గంజాయి పట్టుకుంది. సుమారు 5 కోట్ల విలువైన 940 కిలోల గంజాయిని ఈగల్ టీం పట్టుకుంది. బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ సమీపంలో ఈగల్ టీం మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ఒడిశా నుండి మహారాష్ట్రకు తెలంగాణ మీదుగా డీసీఎం లో తరలిస్తుండగా బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ దగ్గర పోలీసులు పట్టుకున్నారు. 35 సంచులలో 455 గంజాయి ప్యాకెట్లను ఈగల్ టీం సీజ్ చేశారు. టీ ముఠా సారధి పవర్ కుమార్ సమాధాన్ బిస్ వినాయక్ పవర్ లను పోలీసులు అరెస్టు చేశారు. సప్లయర్ సచిన్ గంగారాం చౌహాన్ విక్కీ సేథ్ పరార్ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇటీవల హైదరాబాదులో భారీగా డ్రగ్స్ గంజాయి పట్టుబడుతుంది. పబ్బుల్లోనూ రేవు పార్టీలోనూ డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా సాగుతుంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ గంజాయ్ కట్టడిపై కొత్తగా తీసుకొచ్చిన ఈగల్ టీం ఎక్కడికక్కడ మెరుపు దాడులు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాలు నిర్మూలన కోసం పనిచేసే యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను ఈగల్ గా ప్రభుత్వం పేరు మార్చింది. గద్ద ఎలాగైతే పైనుండి చూసి గురి తప్పకుండా అటాక్ చేస్తుందో అదే మాదిరిగా ఈగల్ డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు అమ్మే వారిపై మెరుపు దాడులు చేసి పట్టుకుంటుంది. అందులో భాగంగానే ఈ యొక్క ముఠాను ఈగల్ టీం చాకచక్యంగా పట్టుకుంది.



## దెబ్బటి తార భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి : కాగజ్ నగర్, జులై 28. కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడకు చెందిన మాజీ కౌన్సిలర్ దెబ్బటి తార ఆదివారం రాత్రి పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసానికి వెళ్లి దెబ్బటి తార భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ కౌన్సిలర్ దెబ్బటి రూప, శ్రీనివాస్, మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, నీరటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో బ్యాగుల పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి : దండేపల్లి, జూలై 28. మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి మండలం గూడెం ప్రభుత్వ పాఠశాల లక్షట్టిపేట్ పట్టణంలో ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రఘునాథ్ వెరబెల్లి స్కూల్ కిట్లు సోమవారం అందించారు. ఆయన మాట్లాడుతూ... ఉన్నత విద్యా తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిలకు దీటుగా రాణించాలని విద్యార్థులకు సూచించారు.

# నూతన రేషన్ కార్డు పంపిణీ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం రేషన్ కార్డుబి10 సంవత్సరాల కల నెరవేర్చిన%శీ% రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించే బాధ్యత మీదేముస్తాబాద్ మండలంలోని మొర్రాయిపల్లె మరియు చీకోడ్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.బిఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూబి
గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతరప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ%ది అన్నారుబి రేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారుఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానేమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారుమహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారు అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పి ఏ సి ఎస్ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే సత్యం గౌడ్ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య మొర్రాయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు రాగం కుమార్ చికోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ మరియు సడిమెల శంకర్ పల్లె రాజా నర్సయ్య %ఎం% ఫయోసిద్దీన్ మెంగని ఎల్లం ఊరడి ప్రశాంత్ వోన్నాజిపేట హరీష్ పల్లె రాయమల్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు మొర్రాయిపల్లె మరియు చికోడు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాజకీయాలకు అతీతంగా బీసీలు ఐక్యం కావాలి..

### బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 28 హైదరాబాద్ రాజకీయాలకు అతీతంగా బీసీలు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.సోమవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.గత ఎనిమిది దశాబ్దాలుగా స్వతంత్ర భారతంలో బీసీలు అన్యాయానికి అణచివేతకు గురువుతూనే ఉన్నారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలు ఊపొందుకున్నాయని ఈ తరుణంలో బీసీ కుల గణన జరిపి జనాభా దామాషా ప్రకారం ఆయా కులాల వారికి విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఒకవేళ ఇప్పుడు తాత్సారం జరిగితే బీసీలు మరో 10 సంవత్సరాలు అణచివేతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బీసీలకు న్యాయం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని ఎవరైతే బీసీలకు ద్రోహం చేయాలని ప్రయత్నిస్తున్నారో వాళ్ళని రాజకీయ సమాధి చేసేందుకు బీసీలు కూడా సిద్ధంగా ఉండాలని ఇటీవల కాలంలో బిజెపి పార్టీ కేంద్రంలో ఒక మాదిరిగా రాష్ట్రంలో ఒక మాదిరిగా మాట్లాడుతున్నదని ఇది ప్రజలందరూ గమనించాలని ఆ పార్టీకి చెందిన ఒక రాజ్యసభ సభ్యుడు బీసీ రిజర్వేషన్ కొరకు ఢిల్లీ లో ధర్నా చేశాడని బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సింది బిజెపి పార్టీయేనని అలాంటిది ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధర్నా చేస్తున్నాడని అతని పట్ల బీజేపీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పొగాకు మానెద్దాం కొత్త జీవితం వైపు అడుగులు వేద్దాం

### టోబాకో ఫ్రీ జెనరేషన్ కోసం కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ




మన సాక్షి గొంతుక ప్రతినిధి కోరుట్ల జూలై 28:నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో పొగాకు వాడకానికి సంబంధించిన హానికర ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తాము నేర్చుకున్న విషయాలను చార్ట్‌లు, పోస్టర్లు, స్లోగన్ కార్డులు, ఫ్లాష్ కార్డుల రూపంలో సృజనాత్మకంగా వ్యక్తపరచారు. అనంతరం టోబాకో ఫ్రీ జెనరేషన్ పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించారు. నిర్వహించిన ముఖ్యమైన కార్యక్రమాలు: చార్ట్‌లు,పోస్టర్లు తయారీ , స్లోగన్లు రాయడం , ఫ్లాష్ కార్డుల ప్రదర్శన , ప్రజల్లో అవగాహన కల్పించే ర్యాలీఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థులు తమతో పాటు సమాజానికీ నశకు వ్యతిరేకంగా మరియు ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలనే సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ముఖ్యంగా పొగ త్రాగినప్పుడు లేదా నోటి ద్వారా వాడినప్పుడు, మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపుతాయని అన్నారు.




## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ గ్రూప్ నందు మిగిలి వున్న 35 సీట్స్ కు బుధవారం %ఙ%:30/7/2025 రోజు వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి, కావున వివిధ గ్రామాలకు చెందిన పదవ తరగతి ఉత్తిర్ణులైన బాలికలు ఈ సదవకాశం వినియోగించుకోగలరు. ఎక్కువ ఉపాధి అవకాశాలు వున్న,ఇంజినీరింగ్ లో వుండే ప్రత్యేకించిన ఈ కంప్యూటర్ సైన్స్ కోర్స్ ను మన పాఠశాల లో ఇంటర్ లోనే ప్రవేశపెట్టిన అంశం విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గుర్రంపోడ్ లో తమ బిడ్డలను జాయిన్ చేయగలరు అని మనవి. హాస్టల్ వసతి కలదు. బోధన నైపుణ్యం కలిగిన గెస్ట్ లెక్చరర్ లు కలరు. ఉచిత పాఠ్య పుస్తకాలు అందించబడును.విద్యార్థులకు విద్యాభ్యాసానికి అన్ని వసతులు ఏర్పాటు చేసి తమ బిడ్డలుగా చూసుకునే సిబ్బంది కలము.




## స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించుటకు

### బిజెపి సానుకూలంగా ఉందిబిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు...

ఖిల్లా ఘన్పూర్ మండల్ 28 జూలై మనసాక్షి గొంతు క స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయి అనుకూలంగా ఉందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు స్పష్టం చేశారు సాధన కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎండి షఫీ అహ్మద్ ఖాన్ వైస్చైర్మన్ దైనం పల్లి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం తార్నాకలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని తన నివాసంలో కలిసింది వికలాంగులను స్థానిక సంస్థల్లో నామినేటెడ్ సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉందన్నారు ఇదివరకే ఈ అంశంపై ప్రభుత్వంకు బిజెపి సానుకూలతను చేశానని ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు రిజర్వేషన్లు అడగడం లేదు ప్రభుత్వానికి పైసా ఖర్చు కూడా కాదని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయాన్ని ప్రతినిధి బృందం రామచంద్రరావు దృష్టికి తీసుకువెళ్లారు ప్రతినిధి బృందంలో సాధనా కమిటీ సలహాదారులు తుడుం రాజేందర్ తో పాటు నాయకులు బాబురావు మన్నే పోచయ్య శ్రీకాంత్ రెడ్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 29 జులై 2025



## ఎస్సీ కులాల రోస్టర్ పాయింట్లు సవరించే వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపేయండి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, జూలై 28. మాలమహానాడు పిలుపులో భాగంగా రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు మంచిర్యాలజాయింట్ కలెక్టర్ కివినతి పత్రం మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులుకుంభాల రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగాకుంభాల రాజేష్,పొట్ట మధుకర్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా సరైన ఎంపరికల్ డేటా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్య, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గ్రూప్-3 లో మాలలతో పాటు మరో 25 కులాలకు అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి ప్రభుత్వం గ్రూప్ 3 లోని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా గ్రూప్ త్రీ కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయిలో కుట్ర చేసిందో అర్థమవుతుందని, మాల మాల అనుబంధ కులాలకు 5 శాతం అవకాశాలు దక్కేలా రోస్టర్ పాయింట్లు సవరించేంత వరకు అన్ని ఉద్యోగనోటిఫికేషన్లు నిలిపివేయాలని అన్నారు ఇటీవల ప్రకటించిన డెంటల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాల్లో ఎస్సీలకు 10 ఉద్యోగాలు కేటాయిస్తే 15 శాతం లో 5 శాతం గా ఉన్న గ్రూప్ 3 కి మూడు ఉద్యోగాలు దక్కవలసి ఉండగా కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కేటాయించడం జరిగిందని అదేవిధంగా శాతవాహన యూనివర్సిటీలో ఎస్సీలకు 6 ఉద్యోగాలు ప్రకటించగా ఐదు శాతం గా ఉన్న గ్రూప్ 3 కి రెండు ఉద్యోగాలు రావాల్సి ఉండగా ఒక్క ఉద్యోగం కూడా కేటాయించబడలేదనిఆయన పేర్కొన్నారు.



## వ్యాపారవేత్త స్వరూప శ్రీరాములు గౌడ్ ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు స్వరూప శ్రీరాములు గౌడ్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి వ్యాపారవేత్తకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. స్వామివారి దర్శనానికి సుమారు గంట సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా పట్టణాల నుంచి, జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించిపోయారు. అనంతరం వ్యాపారవేత్త స్వరూప శ్రీరాములు గౌడ్, అరవింద్ రెడ్డి, లంగర్ హౌస్ కు చెందిన నర్సింలు, గండిపేట్ కు చెందిన శ్రీధర్ యాదవ్ లు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు, సాయిశివ, ప్రమోద్, వీరేశం, రుక్మిణి జగదీశ్వర్ గౌడ్, సావిత్రి సత్యనారాయణ గౌడ్, ఆశా దేవి పాల్గొన్నారు.

## బిసి కల్చరల్ ఫోరమ్ రాష్ట్ర కమిటీలో జనగామ నుండి నలుగురికి ప్రాతినిధ్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి /జనగామ:బిసి కల్చరల్ ఫోరమ్ రాష్ట్ర కమిటీలో జనగామ జిల్లాకు చెందిన నలుగురు కళాకారులకు ప్రాతినిధ్యం లభించింది.సోమవారం హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన బిసి కళాకారుల ఆత్మీయ కలయికలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,అనిల్, ఉద్యమ గాయకులు దరువు అంజన్న రాష్ట్రస్థాయి కళాకారుల సమక్షంలో రాష్ట్ర కమిటీ ప్రకటించారు.జనగామ నుండి రాష్ట్రస్థాయిలో కమిటిలో సాంస్కృతిక కార్యదర్శిగా ప్రజా కళాకారులు,జి.వై.గిరి పౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ,సలహాదారులుగా ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ అవార్డు గ్రహీత ఒగ్గు రవి,కార్యవర్గ సభ్యులుగా కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, కవి పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సోసైటీ వ్యవస్థాపకులు, కవి,గాయకులు అయిలా సొమనర్సింహచారికు అవకాశం దక్కింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు పాల్గొన్నారు.రాష్ట్ర కమిటీ ఎన్నికైన నలుగురికి పలువురు హర్షం ప్రకటించారు.హర్షం ప్రకటించినవారిలో కవి అభినయ శ్రీనివాస్,మోహన్ బైరాగి, వి.వెంకటాచారి,చంద్రమౌళి,లగిశెట్టి ప్రభాకర్,పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,గడ్డం మనోజ్ కుమార్,రంగరాజు ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## పర్యటన నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి.ఈ సందర్భంగా ఆమె గ్రామ పొలాలను సందర్శించి, రైతుల సాగు పరిస్థితులు, పంటల ప్రగతి, నీటి వనరులు, మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.రైతుల సమస్యలను ఎంతో ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునే విధంగా గౌరవ ఎమ్మెల్యే నివేదించబడతాయని ఆమె హామీ ఇచ్చారురైతులు ఈ కార్యక్రమానికి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారుగ్రామంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు, మనాలి ఠాకూర్ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి అనుకూల చర్యలు తీసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి

పులిమడుగు నేషనల్ హైవే-అండర్ బ్రిడ్జి క్రింద ఉన్న మృతదేహ%శీ.
మంచిర్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహం తరలించిన పోలీసులు.




మన సాక్షి గొంతుక ప్రతినిధి : రామకృష్ణాపూర్, జూలై 28. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గల పులిమడుగు గ్రామంలోనీ నేషనల్ హైవే అండర్ బ్రిడ్జి కింద మతిస్థిమితం లేని వ్యక్తి మరణించాడు. వార్త తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని మంచిర్యాల లోనీ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందనీ ఏఎస్ఐ వెంకన్న తెలిపారు.మరణించిన వ్యక్తి వయసు అందాజా 45 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉండి,నలుపు రంగు స్వెటర్,గోధుమ కలర్ టీ షర్ట్, ఎరుపు రంగు టీ షర్ట్, , గోధుమ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని, అతని వివరాలు తెలిసినవారు ఈ క్రింద ఇవ్వబడిన నెంబర్లకు తెలియజేయాలని ఏఎస్ఐ వెంకన్న తెలిపారు.ఎస్సై ఆర్ కె పి :- 8712656572, ఏ ఎస్ ఐ :- 9441278634.



## కేశంపేటకు విద్యుత్ వెలుగులు

**రూ.25 లక్షల నిధులతో మరమ్మతులుకు శ్రీకారం %-% ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తుల ధన్యవాదాలు**

షాద్ నగర్, జూలై 28 (మన సాక్షి గొంతుక):కేశంపేట మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో నిరంతర అంతరాయాలు పలు సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు రూ.25 లక్షల నిధులతో విద్యుత్ మరమ్మతు పనులకు శంకుస్థాపన జరిగింది.గ్రామంలో 50 ఏళ్ల క్రితమే వేసిన పాత విద్యుత్ లైన్లు తరచూ భద్రతాపరమైన సమస్యలకు దారి తీయడంతో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఈ విషయాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, శిథిలమైన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం, పాడైన వైర్లను మార్చడం, అలాగే గ్రామ విస్తరణ ప్రాంతాలకు విద్యుత్ లైన్ల ఏర్పాటు కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించారు.ఎన్నేళ్లుగా సాగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినందుకు గ్రామస్థులు ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మన సాక్షి గొంతుక మల్లాపూర్ జులై 28 : మల్లాపూర్ మండలంలో సోమవారం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట,రాఘవపేట, నడికుడ,మొగిలిపేట,ఓబులాపూర్,ధాంరాజ్ పల్లి, వాల్గొండ,మల్లాపూర్,గొర్రెపల్లి,వేంపల్లి వెంకట్రావుపేట, రేగుంట,సాతారం,గుండంపల్లి,చిట్టాపూర్,సిరిపూర్, కుస్తాపూర్,రత్నాపూర్ గ్రామాలకు వెళ్లి (57,06,612/) యాభై ఏడు లక్షల ఆరువేల ఆరు వందల పన్నెండు రూపాయల విలువగల (57) యాభై ఏడు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, (5,58,000/) ఐదు లక్షల యాభై ఎనిమిది వేళ రూపాయల విలువగల 18 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణా రావు

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 28: కోరుట్ల మండలం లోని ఐలాపూర్ యూసుఫ్ నగర్ గ్రామాలలో బాధిత కుటుంబాలను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు పరామర్శించారు.మండలంలోని ఐలాపూర్ కు చెందిన పోట్ట గంగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో బత్తిని పెద్ద రమేష్ ఇటీవల గల్ఫ్ దేశంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ%శీ% వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ శశి%శీ%ధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి...



ఖిల్లా గన్ పూర్ మండల్ 28 జులై మన సాక్షి గొంతుక వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో చత్తీస్గడ్ రాజస్థాన్ తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎమ్మార్వో ను వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ సభ్యులు ఎమ్మార్వో ను వినతి పత్రాన్ని అందజేసింది ఈ వినతి పత్రంలో గ్రామపంచాయతీలో మండల పరిషత్తులు జిల్లా పరిషత్తుల్లో బలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా నియమించాలని విజ్ఞప్తి చేసింది స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమాంతవంతంగా అమలు అవుతాయని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వికలాంగుల స్థానిక సంస్థల్లో స్వాతినిత్యం పొందితే రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు వికలాంగుల పెన్షన్లు, కోటా ప్రకారం పూర్తిస్థాయిలో అందుతాయని ప్రత్యక్షంగా వికలాంగులు పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలు అధికారుల కోసం స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్న సందర్భంలో తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ సభ్యులు ఎమ్మార్వోను కోరడం జరిగింది జరిగింది కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి ఇండియా వనపర్తి జిల్లా కోశాధికారి సుశీల గోవిందమ్మ విజయ్ చిన్నంబావి మండల అధ్యక్షుడు మధు మండల్ కార్యదర్శి ఇతరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## విశ్వశాంతి హైస్కూల్లో పర్యావరణ దినోత్సవం

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి జులై 28 : కోరుట్ల పట్టణంలోని గడి బురుజు వద్ద గల విశ్వ శాంతి హై స్కూల్లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మొక్కలు నాటారు.అనంతరం విద్యార్థులు ర్యాలీ గా వెళ్లి పర్యావరణాన్ని కాపాడాలని నినదించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రకృతి సమతుల్యంగా ఉండి మంచి గాలి, నీరు అందాలంటే చెట్లను పెంచాలని విద్యార్థులందరు వారి ఇళ్ల వద్ద మొక్కలు పెంచాలని అదేవిదంగా మీ పొరుగు వారికి అవగాహన కల్పించి మొక్కలు పెంచేలా చూడాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల సమస్యలు అడిగి తెలుసుకున్న మనాలి ఠాగూర్

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి రామగుండం నియోజకవర్గం.ఆయన సతీమణి మనాలి ఠాకూర్ పిల్లలతో సంభాషించి, వారికి కలసి చదివే విధానం గురించి తెలుసుకున్నారు. అంతేకాకుండా, ప్రభుత్వం ద్వారా అందజేయబడుతున్న మధ్యాహ్న భోజనాల గుణాత్మకత మరియు చిన్నపిల్లలు పట్ల అందుబాటును కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"భవిష్యత్తు తరాల కోసం విద్య ఎంతో ముఖ్యం. పిల్లలకు మంచి చదువు, ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే మా ప్రాధాన్యత," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు

## వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జువ్వాడి నర్సింగ రావు.



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి జులై 28 :కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్డిఎస్ నిధులు మంజూరు కాగా అందుకు సంబంధించిన పనులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు సోమవారం ప్రారంభించారు. అనంతరం పోచమ్మల సంఘ సభ్యులు జువ్వాడి నర్సింగ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం అంబేద్కర్ సంఘ మహిళలు కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగ రావు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పైడిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు ఎస్డిఎఫ్ నిధులు మంజూరు కాగా అందుకు సంబంధించిన పాఠశాల అదనపు గది పనులనుజువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అయిలాపూర్ , పైడిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలలకు కలిపి ఇరవై తొమ్మిది లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వెంటనే చెల్లించండి.



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు పంచాయతీ కార్యదర్శులు జోక్యం చేసుకోవాలి. బొప్పపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ....కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని బొప్ప పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు నూటికి పది మంది వరకు కూడా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్ మెంట్ బిల్లులు రాలేవని ఇండ్లు కట్టుకునేవారు అప్పులు తెచ్చుకుని కట్టిన బిల్లులు ఇప్పించడం లో పంచాయతీ అధికారులు జోక్యం చేసుకోవడం లేదని, ప్రభుత్వం నుండి జాబితా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇండ్లు కట్టాలని ఒత్తిడి తెచ్చిన పంచాయతీ కార్యదర్శులు అదే స్థాయిలో బిల్లులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు.మండలం లోని ఆయా గ్రామాల ప్రత్యేకా ధికారులు సైతం చొరవ చూపాలని అధికారులను ఆయన కోరారు. బిల్లులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందుకుంటే త్వరలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముట్టడిస్తామని కొండ హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్ల హక్కుల కోసం బీఎంఎస్ పోరాటం

లాగిన్ వ్యవస్థలో అవకతవకలు తొలగించాలని డిమాండ్

చింతల నందకిషోర్ నేతృత్వంలో ఖైరతాబాద్ ఆర్‌టీవో ఎదుట ఆందోళన




హైదరాబాద్, జులై 28 (మన సాక్షి గొంతుక):రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ బీఎంఎస్ ఆటో, టాక్సీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఆర్‌టీవో కార్యాలయం ఎదుట సోమవారం బహుళ సంఖ్యలో డ్రైవర్లు ఆందోళనకు దిగారు. చింతల నందకిషోర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వానికి నినాదాలతో వణికించారు. ఆర్‌టీవో జాయింట్ కమిషనర్ చే. శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో కీలకంగా పేర్కొన్న డిమాండ్లు ఇవే: ఇప్పటి వరకు షోరూం యాజమానులు, డీలర్లు, ఫైనాన్స్ సంస్థలు స్వచ్ఛంధంగా చేసిన లాగిన్లను రద్దు చేయాలి. ఇకపై అన్ని లాగిన్లు ఆర్టీవోఅధికారుల సమక్షంలో మాత్రమే జరగాలి. కొత్త ఆటోలను కనీసం ఐదు సంవత్సరాల పాటు ఇతరులకు అమ్మకుండా నిబంధనలు అమలులోకి తీసుకురావాలి.ఆటోలను బ్లాక్లో అధిక ధరలకు విక్రయిస్తున్న షోరూం యాజమానులు, ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకుని వారి అనుమతులు రద్దు చేయాలి. అర్హులైన ఆటో డ్రైవర్లకు నేరుగా ఆటోలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలి. తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా ఆటోలు లభించేలా ప్రత్యేక విధానం రూపొందించాలి.ఈ నిరసన కార్యక్రమంలో పెంటయ్య గౌడ్, హబీబ్, సైదులు, శ్రీధర్ రెడ్డి శంకర్, శ్రీనివాస్, సంతోష్, ఫరీద్, గిరిరాజు, కిషన్, జగదీష్, నరేందర్, సలీం, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి .




మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ - కరపత్రం ఆవిష్కరణఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల కేంద్రం లో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ స్తూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూదీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందని అన్నారు.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు కె.శ్వనాథ్, టి. రత్నకుమార్, గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, ఐతా బాపు,పులిపాక రవీందర్, సుంకరి మల్లేష్,గడ్డం లక్ష్మణ్, కొండ గొర్ల గట్టయ్య,అక్కల బాపు, %బష్ట్ర% రామిల్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు లబ్ధిదారుడు కర్రే రవి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అన్ని గ్రామాలలో మొదలయ్యాయని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో మొదటి విడత డబ్బులు జమ కావడం జరుగుతుందని,ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల జంపయ్య, వేణువందన కిష్టయ్య అల్వాల ఉప్పలయ్య ,కర్రే లక్ష్మయ్య, ఎద్దు పుల్లయ్య, గంధమల్లకిష్టయ్య ,మహేందర్, ఉపేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సత్కరించిన జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి జులై 28:జగిత్యాల జిల్లాలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే , జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శాలువాతో సత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో వారితో తాజా మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## ధైర్యమే రక్షక బంధం

జీ తెలుగు రిపోర్టర్ ఖాజా పాషాను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్‌నగర్, జూలై 28 (మన సాక్షి గొంతుక ):ప్రమాదానికైనా ధైర్యంగా ఎదిరించే మనోబలమే రక్షణగా నిలుస్తుంది. మానసిక ధైర్యం ఉన్నవారే కష్ట సమయంలో నిలదొక్కుకుంటారు," అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన లిజీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజా పాషా (లడ్డు)లిను ఆయన సోమవారం పరామర్శించారు.షాద్‌నగర్ శ్రీనగర్ కాలనీలో ఉన్న పాషా నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. "త్వరగా కోలుకోవాలని" ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. చిన్న నిర్లక్ష్యమే ప్రాణాంతక పరిస్థితులకు దారి తీస్తుంది," అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్, మాదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి,మీడియా ప్రతినిధులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్ 9 ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, దిశ రమేష్,బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, శివ చారి, కాట సుధీర్, గుట్ట రాజు, బాదేపల్లి గోపాల్ గౌడ్, తుప్పర రవీందర్, లింగారెడ్డి గూడ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 29 జులై 2025



# పాత్రికేయులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి జులై 28:కోరుట్ల పట్టణంలోని విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామానికి చెందిన సూర్య దినపత్రిక పాత్రికేయులు గోరువంతుల నారాయణకు ఇన్ఫెక్షన్ కారణంగా కాలును తొలగించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు సోమవారం ఎకిన్ పూర్ గ్రామంలోని నారాయణ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఇట్టి కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీలకు స్మశానవాటికల్ని కేటాయించండి

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జులై 28జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించిన మైనార్టీ నాయకులు మరియు అఖిలపక్ష నాయకులు. జోగులాంబ గద్వాల జిల్లాలో అనేక గ్రామాల్లో ముస్లిం మైనార్టీలకు స్మశాన వాటికలు లేవని, కొన్ని గ్రామాల్లో ఉన్న వాటికి హద్దుబందులు లేకపోవడంతో అంత్యక్రియల సమయంలో వివాదాలు చెలరేగుతున్నాయని వీటిని సరి చేయడానికి రెవెన్యూ యంత్రాంగం చొరవ చూపాలని, ఈరోజు మైనార్టీ నాయకులు ఆవాజ్ కమిటీ మరియు అఖిలపక్షం తరఫున జాయింట్ కలెక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ గారికి వినతి పత్రం సమర్పించారు. అనేక గ్రామాల్లో స్మశాన వాటికలు సొంతంగా కొనుగోలు చేసి స్థిరపరచడానికి సర్వే చేయించడానికి రెవెన్యూ అధికారులు సహకరించక పోడంతో వివాదాలు చెలరేగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మరియు క్రిస్టియన్ మతాల స్మశాన వాటికలను సరి చేయకపోవడం సోషనీయమని, ఇప్పటికైనా అన్ని గ్రామాల్లో కలెక్టర్ గారూ చొరవ తీసుకొని ఎక్కడెక్కడ స్మశాన వాటికలు ఉన్నాయి, ఎక్కడ లేవు సమగ్రమైన రిపోర్టును తెప్పించుకోవాలని, ఉన్న దగ్గర సర్వే చేయించి కాంపౌండ్లు నిర్మించాలని, లేనిదెగ్గర ప్రభుత్వమే స్థలాలని కేటాయించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మొహమ్మద్ రహమతుల్లా, గట్టు నరసింహులు, ఉప్పేర్ నరసింహ, యునుస్, షరీఫ్, కొత్తపల్లి సుభాన్, పాల్వాయి హాజీ, ముస్తఫా, సాధత్, పెద్ద ఖాజా, అబ్దుల్ సుభాన్ భాష, అహ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగి హార్ట్ ఎటాక్ తో మృతి



మన/ సాక్షి //గొంతుక// గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖనికి పవరోజు కాల సింగరేణి ఓసిపి టు ఉద్యోగి చెందిన పెరక ప్రకాష్ గారు ఇటీవలే అమెరికాలోని ఆస్టిన్ నగరంలో మృతిచెందారు, బంధువులునియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి విషయాన్ని తెలుపగా వెంటనే స్పందించి ప్రకాష్ పార్థివదేహాన్ని మూడు రోజులు రావడానికి పడుతుంది గోదావరిఖనికి తీసుకొచ్చే విషయంలో వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆస్టిన్ లోని తానా ప్రతినిధులతో మాట్లాడి, అలాగే తన మిత్రులతో మాట్లాడి పంపించే ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెరక ప్రకాష్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని హరీష్ రెడ్డిగారు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# జీవో నెం.49 రద్దుకై ప్రాణ త్యాగాలకు సిద్ధం



మన సాక్షి గొంతుక ప్రతినిధి:ఆసిఫాబాద్, జులై 28.కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు తుడుందెబ్బ ఆధ్వర్యంలో జీవో నెం.49 రద్దుకై మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమురం భీం భవనం నుండి పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి ఆసిఫాబాద్ పట్టణంలోని కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కలెక్టరేట్కు ర్యాలీగా చేరుకున్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకులు, ఆదివాసి నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ... జీవో నెం. 49 రద్దుకై ప్రాణ త్యాగాలకు కూడా సిద్ధమని తెలిపారు. జీవో నెం. 49 కేవలం ఆదివాసుల సమస్య కాదని గిరిజనేతరులు కూడా ఈ జీవో వలన తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కొమురం భీమ్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ పేరిట ఫారెస్ట్ అధికారులు ప్రతి విషయంలో




మితిమీరిన జోక్యం చేసుకుంటారని కనీసం రోడ్లు, బోరింగులు వేసుకునే పరిస్థితి కూడా ఉండదని అన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విటల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జీవో నెం.49 రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తే రాజీనామా చేస్తామనడం హాస్యాస్పదమని, అదే ముఖ్యమంత్రి వద్ద ఈ జీవో రద్దు చేయని పక్షంలో రాజీనామా చేస్తామని అంటే వెంటనే జీవో రద్దు అయ్యేదని అన్నారు. ఇకనైనా వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి కార్యచరణ తలపెట్టి ఈ జీవో నెం. 49 రద్దు కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే ఈ ఉద్యమానికి దూరంగా ఉంటున్నారని మిగతా అఖిలపక్షాలు, ఆదివాసి సంఘాలు అందరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు.వచ్చే సోమవారం కాగజ్ నగర్ లోని ఫారెస్ట్ కార్యాలయాన్ని తుడుందెబ్బ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని, దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నాక విజయ్, జిల్లా అధ్యక్షులు కోవా విజయ్, కొమురం భీం జిల్లా భాజపా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, ఆదివాసి సంఘాల నాయకులు బాబురావు, ప్రభాకర్, సోయం చిన్నయ్య, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి అరిగేలా మల్లికార్జున్, భాజపా మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వసతులు లేని గురుకుల పాఠశాలలు

## ఎస్సీ ఎస్టీ,బీసీ,ఎంజెపి గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయ భాస్కర్ జు లై 28మరియు విద్యార్థులకు భోజన నాణ్యత,త్రాగునీరు బాత్రూంలు సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గురుకులాల్లో ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,అవాజ్ రాష్ట్ర ఉపాఅధ్యక్షులు ఆతుకూరి రెహమాన్,జిల్లా సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ వీరన్న,మోనేశ్,జీకే దేవేంద్ర,విక్రమ సింహ రెడ్డి,సుధాకర్,జయన్న,మథర్స్ కమిటీ సభ్యులు పద్మ,జయమ్మ,సిఆర్పిఎఫ్ జిల్లా కార్యదర్శి హానిమిరెడ్డి మరియు పేరెంట్స్ కమిటీ,సిఆర్పిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర కీలకం

## మందమర్రి జియం జి. దేవేందర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, జులై 28.మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 8వ స్ట్రక్చర్ సమావేశం సోమవారం నిర్వహించారు.సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,రామకృష్ణాపూర్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో జి.ఎం జి.దేవేందర్ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ... సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల పురోగతి గురించి చర్చించారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను జి యం దేవేందర్ ఆదేశించారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరి చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం సురేష్,ఇన్చార్జి ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా, ఐ.ఈ.డి,ఎస్.ఈ కిరణ్ కుమార్, సివిల్ ఎస్.ఇ రాము,డి.వై.పి.ఎం సందీప్, సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# రేవతి పాఠశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. సీబీఎస్సీ నుండి పదిమంది బాలికలను, పదిమంది బాలురలను, స్టేట్ బోర్డు నుండి పదిమంది బాలురలను పదిమంది బాలికలకు ఎన్నికలు నిర్వహించారు. ఈ విద్యార్థులు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పోటీలో నిలబడ్డారు. స్టేట్ ఎన్నికలు ఒక విధంగా, సీబీఎస్సీ బోర్డు ఎన్నికలు ఒక విధంగా నిర్వహించారు. ఎన్నికలను స్టూడెంట్ కౌన్సిల్ నిర్వహించడంలో ఒక ప్రధాన విషయం ఉన్నదన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశనుండే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నిర్వహించడం. చివరిగా ఎన్నికలలో వారికి వచ్చిన ఓట్లను లెక్కించి ఎవరు ప్రథమ స్థానం వచ్చినారు. ఎవరు ద్వితీయ స్థానం వచ్చినారో అన్నది వారి సమక్షంలోనే ఓట్లను లెక్కించడం జరిగింది. ఎవరు మొదటి, ఎవరు ద్వితీయ అనేది వారి సమక్షంలోనే చెప్పారు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే వీరి స్కూల్ కరికులంలో సాంఘిక శాస్త్రం నందు డెమోక్రసీ అనే పాఠ్యాంశం ఉందన్నారు. ఇది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని, పదవ తరగతిలో ఈ కాన్సెప్ట్ చాలా సులువుగా వారికి అర్థమయ్యే రీతిలో ఉంటుందన్నారు. విద్యార్థులను నాయకుడిగా ఎన్నుకోబడతారు అనేది నిజ జీవితంలో చూపించడం జరిగింది. వీరందరికీ ఒక బ్యాలెట్ పేపరు ఇవ్వడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎలా జరుగుతున్నవి అనేది విద్యార్థులందరికీ కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు, అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ విజయ్ శేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, చంద్రశేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయులపై మెరుపు దాడి



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 28 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లోని శ్రీరాములపల్లి గ్రామం సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురుని గొల్లపెల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సిబ్బందితో కలిసి సోమవారం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురుని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.7380 /- నగదు నాలుగు సెల్ ఫోన్ స్వాధీనం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.గొల్లపెల్లి మండలం పరిధిలో ఎలాంటి నిషేధిత ఆటలు ఆడటం,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం చట్ట రీత్య నేరం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి హెచ్చరించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పెంజెర్లలో యువతి అనుమానాస్పద మృతి

షాద్‌నగర్, జూలై 28 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజెర్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకున్న యువతి మృతిచేసిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఇంట్లో మంచం పై అనుమానాస్పదంగా మృతదేహంగా కనిపించిన రుచిత (17) మృతికి సంబంధించి పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఆమె సోదరుడు రోహిత్






పరారీలో ఉండటం, తల్లిదండ్రులు ఆయన మీదే అనుమానం వ్యక్తం చేయడం ఇప్పుడు కొత్త మలుపులకు దారితీస్తోంది. గ్రామస్థులు సంఘటనపై దిగ్భ్రాంతికి లోనయ్యారు.అక్క చనిపోయింది.. తమ్ముడు కనిపించడంలేదు!పెంజెర్లకు చెందిన రాఘవేందర్ (42) దంపతులకు ఇద్దరు సంతానం %-% కూతురు రుచిత, కుమారుడు రోహిత్. సోమవారం మధ్యాహ్నం ఇంటి పక్కనే ఉన్నవాళ్లు రుచిత మంచం మీద చనిపోయి ఉన్నట్టు గమనించి, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు ఇంటికి చేరుకుని చూసేసరికి ఆమె ఇప్పటికే మృతి చెందినట్టు తెలిసింది. వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించగా, రుచిత తమ్ముడు రోహిత్ అక్కడ లేదని, అతను పరారీలో ఉన్నట్టు తెలిసింది. దీంతో పోలీసులు హత్య కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.వారి కళ్లముందే విషాదం..!తల్లిదండ్రులు తమ కుమారుడే ఈ దారుణానికి పాల్పడి ఉండొచ్చని భావిస్తున్నారు. “ఇదేమి తలపోయాం, అక్కచెల్లెళ్ల మాధుర్యాన్ని మరిచిపోయి రక్త సంబంధాన్ని చించడమేంటీ?” అంటూ కన్నీళ్లు విడుస్తున్నారు.వదంతులకు ఊతమిచ్చే మౌనంఘటన అనంతరం గ్రామంలో గుసగుసలు, అనుమానాలు బలపడుతున్నాయి. రుచిత మృతికి కారణం ఏంటి? ఎందుకిలా జరిగింది? రోహిత్ ఎందుకు పరారీ అయ్యాడు? అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు లేవు. ఒకే ఇంట్లో ఈ విధంగా ఘటనలు జరగడం గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తోంది.పోలీసుల నుంచి సమగ్ర నివేదిక ఎప్పుడూ?“ఈ కేసును హత్య కోణంలో పరిశీలిస్తున్నాం. నిందితుడైన రోహిత్ కోసం గాలింపు జరుగుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించాం. నిజాలు త్వరలో వెల్లడిస్తాం” అని కొత్తూరు ఎస్సై మీడియాకు తెలిపారు.ప్రశ్నలు మిగిలినప్పుడు న్యాయం ఊహలకే పరిమితం..!ఈ ఘటనపై నిజాలు త్వరగా వెలుగులోకి రావాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని గ్రామస్థులు, ప్రజా సంఘాలు, పలువురు కోరుతున్నారు. ఒకవేళ నిందితుడు తనవాడైతే%ౌ% ఈ హత్య వెనుకున్న కారణాలేంటన్నది పోలీసులపై ఆధారపడి ఉంది.



## వృద్ధులు దివ్యాంగులకు కలెక్టర్ హరిచందన శుభ వార్త...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 28 హైదరాబాద్ నగరంలోని వృద్ధులు దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ హరిచందన శుభవార్త తెలిపారు. నగరంలో ప్రతి సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడానికి ప్రజలు తండోపా తండలుగా వస్తున్న విషయంలో వృద్ధులు దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్న విషయం కలెక్టర్ హరిచందన గమనించి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకనుండి వృద్ధులు దివ్యాంగులు వాట్సాప్ లో తమ సమస్యలు తెలియజేయవచ్చని అందుకు 7416687878 అనే మొబైల్ నెంబర్ ని కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఇకనుండి ప్రజావాణిలో క్యూలో నిలబడి వృద్ధులు దివ్యాంగులు ఇబ్బంది పడవలసిన అవసరం లేదని వాట్సాప్ లో ఫిర్యాదు చేయవచ్చని సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని కలెక్టర్ హరిచందన తెలిపారు.

## ఇంటర్మీడియట్ సీట్ల ఖాళీలపై విద్యార్థులకు ముఖ్య సమాచారం:

### ఆదర్శ కళాశాల అదనపు బాధ్యత ప్రిన్సిపాల్ టి సునీత




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు సీట్లు ఖాళీగా ఉన్నాయని అదనపు బాధ్యత ప్రిన్సిపాల్ టి సునీత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికి గాను జూనియర్ కళాశాలలో ఎంపీసీ 29, బైపీసీ 29 సీట్లు, ఆరవ తరగతిలో నాలుగు సీట్లు ఉన్నాయి. ఈ సీట్ల కొరకు ఈనెల 29వ తేదీ నుండి వచ్చేనెల ఆగస్టు రెండవ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలలో ఉపాధ్యాయులను సంప్రదించగలరని ప్రిన్సిపాల్ కోరారు.

## కైకలి .చేసుకునే వారి సమస్య తెలుసుకొని వారి వెంట ఆటో ట్రాలీలో వెళ్తున్న మనాలి.ఠాగూర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా.రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలం పెద్దంపేట గ్రామ రైతులతో కలిసి గ్రామ పొలాలను సందర్శించి రైతుల సాగు పరిస్థితులు పంటల ప్రగతి నీటి వనరుల మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్న రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్




## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఎక్కడ, వైద్యం ఎక్కడ

### -ప్రజావాణిలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సరిపడు సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల పేద ప్రజలకు సకాలంలో వైద్యం అందక ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేక తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, గతంలో కూడా వైద్య విధాన పరిషత్ లో ఫిర్యాదు చేసిన చర్యలు చేపట్టక పోవడం బాధాకరమని బిజేపీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని యెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో జబ్రీగల అశోక్, జంగే శ్రీనివాస్ యాదవ్, చెరుకూరి సురేష్, నౌసుదాసు, బీరప్ప, కంబెల్లపల్లి శశిధర్ రెడ్డి, బస్వాపురం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## సీత్లా భవాని జాతరలో జర్పుల దశరథ్ నాయక్

### బంజారా సంప్రదాయాలకు బ్రతుకు పలుకులు..

### తండా వారితో కలిసి పండుగ సంబరాలు

కడ్తాల్, జూలై 28 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):కడ్తాల్ మండలంలోని నార్లకుంట తండాలో సోమవారం సీత్లా భవాని జాతర వేడుకలు ఆవేశభరితంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను స్థానికులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ, “సీత్లా భవానిని బంజారా ప్రజలు తమ భక్తి భావంతో కొలుస్తారు. మంచి వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏటా ఈ పండుగను నిర్వహిస్తారు” అన్నారు. తండాల సంస్కృతి, సంప్రదాయాలు మన బతుకుబిడ్డలవీ అని, వాటిని భవిష్యత తరాలకు అందించే బాధ్యత మనందరిదీ అని ఆయన హితవు పలికారు.తండా ప్రజల నుంచి ఘన సన్మానంకార్యక్రమానికి విచ్చేసిన దశరథ్ నాయక్‌కి నార్లకుంట తండా వాసులు శాలువాతో సత్కారం చేశారు. కార్యక్రమానికి మాజీ సర్పంచ్ పూజా దేవా, మాజీ ఎంపీటీసీ ప్రియా, రమేష్ నాయక్, హానీయా, రామచందర్, యాదయ్య, హరికృష్ణ, బిచ్చ, నగ్రాజ్, రవి, భాస్కర్, శీను, వినోద్, గణేష్, హరి, రూప్ సింగ్, శ్రీను తదితర యువకులు, తండా పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.




## చేవెళ్ల నూతన ఎస్సైగా తేజశ్రీ బాధ్యతల స్వీకరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి చేవెళ్ల నూతన ఎస్సైగా సోమవారం తేజశ్రీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇంతకు ముందు జీడిమెట్ల ఎస్సైగా విధులు నిర్వహించారు. ఎస్సై తేజశ్రీ, సీఐ భూపాల్ శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై తేజశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై తేజశ్రీ మాట్లాడుతూ మండలం, మున్సిపల్ లోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయంఅందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండల, మున్సిపల్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండల, మున్సిపల్ ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని తెలియజేశారు.



## గానుగుపహాడ్ చీటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలని రిలే నిరాహారదీక్షలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:గానుగుపహాడ్ చీటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలని జనగామ కలెక్టరేట్ ఎదురుగా రిలే నిరాహార దీక్ష కార్యక్రమం ను సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని బారాస మండల అధ్యక్షులు భైరగోని యాదగిరి గౌడ్ ప్రారంభించారు.ఈ దీక్ష కు వడిచెర్ల మాజీ ఎంపీటీసీ గండి యాదగిరి సంఘీభావం తెలిపారు.ఈ రిలే నిరాహార దీక్షలో బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు యాసారపు కర్ణాకర్,ప్రధాన కార్యదర్శి ఇరుగు సిద్దులు,జెరిపోతుల శ్యామ్,పొన్నగంటి చిరంజీవి,గానుగుపహాడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ పద్మ బాలస్వామి,గ్రామ అధ్యక్షులు ఎడమ ఐలయ్య,కొర్ర శంకర్ నాయక్,సిద్దులు,సదానందం, నరేష్,రాజశేఖర్,అజిత్ బొట్ల రాజు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి

### -నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మర్రి నిరంజన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల:మాజీ కేంద్ర మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్, నెక్లెస్ రోడ్ లో స్ఫూర్తి స్థల్ వద్ద ఘన నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.జైపాల్ రెడ్డి పోరాటం వ్యక్తిత్వం పై ప్రచురించిన పుస్తకాన్ని కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా నేను ప్రజాప్రతినిధిగా కొనసాగడంలో జైపాల్ రెడ్డి ప్రేరణ ఎంతో ఉంది.తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివని అన్నారు.రాజకీయంలో ఉన్నత విలువలు పాటించిన జైపాల్ రెడ్డి జీవితం నేటి తరం నేతలకు ఆదర్శం.వారికి భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాని మంత్రి అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 29 జులై 2025

# ఉత్తమ ప్రతిభావంతులను సన్మానించడం గొప్ప విషయం

## కళాశాల గ్రూప్ టాపర్స్ కి సన్మానం

## విద్యా కుసుమాలకు నగదు పురస్కారం

## కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల( ధర్మకంచ) జనగామ నందు 2025 ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రూప్ టాపర్స్ సన్మాన కార్యక్రమం లో క్యాష్ అవార్డు దాత రమేష్ కుమార్ బజాజ్ క్యాష్ అవార్డును వారి సోదరులు గితేష్ బజాజ్,కృష్ణ జీవన్ బజాజ్ ఇరవై వేల రూపాయలు టాపర్స్ కి అందచేయడం జరిగింది.మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మార్చడానికి మనం చేయగలిగే ఉత్తమమైన పని మనల్ని మనం




విద్యావంతులను చేసుకోవడం. విద్యార్థులు మంచి విద్య ను పొందితే సమాజం లో మంచి పౌరులు అవుతారు కాబట్టి మనం వారికి మంచి విద్యను అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యాపకులను కోరారు.కష్టపడి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉత్తమ ఫలితాలు సాధించి, సమాజానికి ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రపంచాన్ని మార్చగలరు. అలాంటి వారిని ప్రోత్సహించడం మరియు సన్మానించడం చాలా సంతోషకరం అని కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు అన్నారు.మన జీవిత లక్ష్యాలను మరియు కలలను అలాగే జీవితంలో ఏమి చేయాలో తెలుసుకోవడానికి మనం విద్యను పొందాలని సిడిసి మెంబర్ పోకల లింగయ్య విద్యార్థులతో మాట్లాడారు.మనం ఏమి చేయాలో అర్థం చేసుకోవడానికి విద్య మనకు సహాయపడుతుంది ఎందుకంటే ఇది మన జీవితంలో ముఖ్యమైన విషయాలను బోధిస్తుంది.మన జీవితాలను దెబ్బతీసే మరియు బాధ కలిగించే చెడు విషయాలపై మన సమయాన్ని వృధా చేయకుండా ఉండటానికి చదువు సహాయపడుతుందని గితేష్ బజాజ్,కృష్ణ జీవన్ బజాజ్ అన్నారు.గ్రూప్ టాపర్స్ వివరాలు:::శ్రీ చిత్ర (ఎంపీసీ),నజీరా బేగం ( బైపిసి ఉర్దూ మీడియం ), నందకిషోర్ (సిఇసి సెకండియర్), దిలీప్ కుమార్ (హెచ్ఈసి సెకండియర్),బి.కిరణ్మయి ( ఎంపి హెచ్ డబ్ల్యు సెకండ్ ఇయర్ ),డి సురేఖ (ఎ%శీ% ఎల్ టి సెకండ్ ఇయర్),ఎస్.అరవింద్ ( ఏఅండ్ టీ సెకండ్ ఇయర్ ),జి.సునీత్ కుమార్ ( ఏఇటి సెకండ్ ఇయర్ ), డి.గణేష్ ( ఓపి సెకండ్ ఇయర్ ) మరియు ఫస్ట్ ఇయర్స్ లో జె.అఖిల,ఎస్.కృష్ణవేణి,ఎస్. అజయ్,డి.సౌమ్య,షాజియా ఫాతిమా,డి.ప్రవళిక,ఎమ్. బెంజిమెన్,బి,సందీప్,జి.చందర్ లకు క్యాష్ ప్రైజ్ మరియు..సన్మానం పొందినారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు వేముల శేఖర్,అఫ్జాల్,కళాశాల ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్స్ వస్కుల శ్రీనివాస్,మరిపెల్ల రవిప్రసాద్ మరియు సిడిసి మెంబర్స్ జాడిగం వీరేశం,జైనా వెంకటరమణ, అధ్యాపకుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# గాంధీ భవన్ నుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రకటన




మన //సాక్షి //గొంతుక// గోదావరి//పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాల్లో ఇది ఒకటి. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో నేరుగా కలుసుకుని, వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు, ప్రభుత్వ పథకాలను వివరించడానికి పాదయాత్ర రూపంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పి.సి.సి ది . నిర్ణయం తీసుకుంది.ఈ పాదయాత్రలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు, ఎఐసిసి జనరల్ సెక్రటరీ, రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గారు స్వయంగా పాల్గొంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 1000 మంది కార్యకర్తలతో ఐదు నుంచి పది కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించనున్నామని, అనంతరం రాత్రివేళ ప్రాంతంలో బస చేసి శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇది కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా %-% ప్రజలతో ముఖాముఖి సంభాషణ, సమస్యల పరిష్కారానికి చర్చలు, ముఖ్య నేతలతో సమావేశాలుగా కూడా మారనుంది. ఈ కార్యక్రమం తొలి దశగా ఆగస్టు 6వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాల్లో తెలంగాణ దేశానికి ఐకాన్‌గా నిలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన వైఖరిని ప్రజలు మరచిపోలేరు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా నిబద్ధంగా పనిచేస్తోంది."ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందించాలని, ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ యాత్ర ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లోకి చేరవేయడమే లక్ష్యమని తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలోగూగులోతు శ్రీదేవి కృష్ణ దంపతుల ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన కార్యక్రమంలో పీపీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి,బిపి నాయక్,మాజీ గ్రామ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, బద్రు నాయక్,శాస్త్రి,యార్లగడ్డ శ్రీనివాసరావు,జనప్రియ కుమార్ గుగులోత్ వేణుగోపాల్,రవి గుగులోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇంటిని ముట్టడించిన ఫార్మాసిటీ బాధిత రైతులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఫార్మాసిటీ బాధిత రైతులు ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి ఇంటిని ముట్టడించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం లోని మేడిపల్లి, తాడిపర్తి, నానక్ నగర్, కురుమిద్ద గ్రామాలకు చెందిన ఫార్మాసిటీ బాధిత రైతులు సోమవారం ఉదయం తెల్లవారుజామునే ట్రాక్టర్లు కట్టుకొని తిరుమల హిల్స్లోని ఎమ్మెల్యే రంగారెడ్డి ఇంటికి పెద్ద ఎత్తున చేరుకున్నారు రంగారెడ్డి ఇంటి ముందు సుమారు 300 మంది రైతులు మహిళలు యువకులు బయటయించి లకార్డులను ప్రదర్శించి నిరసన చేపట్టారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎమ్మెల్యే రంగారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదంటూ రైతులు భీష్మించి కూర్చున్నారు. సందర్భంగా ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఫార్మ బాధిత రైతులకు ఎమ్మెల్యే రంగారెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని ఫార్మా బాధిత రైతులకు భూములను తిరిగి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికి సామి నెరవేర్చకపోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు ఫార్మాసిటీ పై ప్రభుత్వం స్పష్టత ప్రకటన చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఫార్మకు ఇవ్వని 2500 ఎకరాల భూమిని తిరిగి రైతుల పేరిట ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు నిషేధిత జాబితా నుండి ఇంటి భూములను వెంటనే తొలగించాలని కోరారు రైతులకు రైతు భరోసా రైతు బీమా పంట రుణం రుణమాఫీ రైతుల భూమిని అమ్ముకునేందుకు వీలుగా రిజిస్ట్రేషన్ అయ్యేలా వసతి కల్పించాలని ఆమె కోరారు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతులతో కలిసి పాదయాత్ర చేసిన మంత్రులు సీతక్క భట్టి విక్రమార్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్సీలు కోదండరాం తీన్మార్ మల్లన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలు నేడు పార్టీ అధికారంలోకి వచ్చి వారికి పదవులు రాగానే ఫార్మా రైతులను పూర్తిగా విస్మరించాలని ఆమె మండిపడ్డారు ఇకపై రైతులతో పాదయాత్ర చేసి రైతులను విస్మరించిన ప్రతి నాయకుడిని ఇంటిని ముట్టడించి నిలదీస్తామని ఆమె స్పష్టం చేశారు ఇప్పటికీ రైతులకు న్యాయం జరగకపోతే ఇంకా ఆందోళనలు మరింత చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కనమోని గణేష్, సామ నిరంజన్, కుందారపు నారాయణ, పాపిరెడ్డి, చేన్నయ్య సందీప్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, రాజశేఖర్ రెడ్డి, మహిళలా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కూకట్ పల్లి ఐడియల్ ఫ్యాక్టరీలో పేలుడు ఒకరు మృతి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 28 హైదరాబాద్ కూకట్ పల్లి ఐడియల్ కంపెనీలో సోమవారం రాత్రి ప్రమాదం జరిగింది. స్క్రాప్ కు సంబంధించిన మెటీరియల్ గ్యాస్ కట్టర్ తో కట్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించిందని ఈ ప్రమాదంలో ఎండి ముబీన్ 34 మృతిచెందగా జమీల్ అహ్మద్ 27 తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైనట్లు కూకట్ పల్లి పోలీసులు తెలిపారు. పేలుడుకు సంబంధించిన విషయంపై ఆరాధిస్తున్నట్లు కూకట్ పల్లి పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ పేలుడు సంబంధించి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క గ్రామంలో కూడా నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టినందుకు గ్రామాలలో నేడు ఇందిరమ్మ ఇండ్ల పండుగ జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు లింగంపల్లి, పడమటి కేశవపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి ,మసూద్, వెంకట్ గౌడ్, ఆగయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, భాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు లబ్ధిదారుడు కర్రే రవి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల జంపయ్య, వేణువందన కిష్టయ్య అల్వాల ఉప్పలయ్య ,కర్రే లక్ష్మయ్య, ఎద్దు పుల్లయ్య, గంధమల్లకిష్టయ్య ,మహేందర్, ఉపేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

